అక్షరతూణీరం

దేశాధ్యక్షపదవిలో ఒకనీగ్రోకవి

"నీ ప్రణాళిక మాదిక! కోడిపిల్లల గుంపును కృష్ణపక్షీ వాడినుండి కాపాడుతాము. తూర్పునుండి పడమటికి, ఉత్తరమునండి దక్షిణానికి బాగుగా విస్తరించి విగా నిల్చొన్న జనులను సంఘటితం చేస్తాము. అరమరలులేని ఏకోదరులుగా చూస్తాము. విశాలవిశ్వం దిక్కటాలకుండేటి ప్రతి గాడ్పునూ అభిముఖులను గావిస్తాము"

ఈ భావంతో చేసే జాతీయగీతాన్ని నీగ్రో జేశానికి ప్రసాదించిన కవి రాయా సెంఘార్, నేడు మాతృదేశపు పదవిని అలంకరిస్తున్నాడు. పుట్టికి 56 యేళ్ళక్రితం జన్మించి, వాలోఫ్ అనే కొత్తాకులపు పట్నంలో వ్యాపారపడి తండ్రి క్రైస్తవుడు. రైతు కూలీలు తండ్రి కొండరు కుటుంబ సభ్యులు. ఏనూనూ, మహాస్మృతులూ నమ్ముకొని ఆఫ్రికాన్లు మరికొందరు. వాళ్ళకు జేవుడు రాళ్ళలో పుట్టి ధ్యానిమ్చేసాడు మానవాతీత శక్తులగురించి ఎన్నో కథలు చెప్పేవాళ్ళు.

ఏడేళ్ళ వయసున బడిలో చేసి నప్పుడు, ఫ్రెంచిభాష నేర్చుకోవడం ఇ, స్థానిక భాష ఒకటి, దానికి బదులు వ్రాయి, తేడా వ్యావహారిక మింగ్లిషు. మతాలు, జీవిత విధానాలు, భావాలు, ఆశలూ లంగా ఉండేవి పెరుగుతూ పుట్టి పెరిగి దేశమో, సెంఘార్ దృష్టి విస్తరించింది. భాషా శాస్త్రవేత్త, వైయాకరణి, శబ్దపరిణామ శాస్త్రజ్ఞుడు కాగలిగాడు 1928 నాటి పారిస్‌లోని విశ్వవిద్యాలయంలో చదివి, ఉచిత వేతనంతోటి పేరెన్నికగంటికి పయనించి, సార్బోన్ విశ్వవిద్యాలయం

శ్రీ కె.వి.రమణారెడ్డి

చేరాడు. యూనివర్సిటీ పట్టా పుచ్చుకొను సంపాదించిన ప్రథమ ఆఫ్రికన్ నీగ్రో అతనే.

పట్టాతీసుకొని, ఫ్రెంచిరాష్ట్రాలలో పేరెన్ మహానగర పరిసరాలలో ఆఫ్రికా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయవృత్తి నిర్వహించాడు. ఇంతలో రెండో ప్రపంచయుద్ధం రాజకీయాల పట్లనాసక్తి, బ్రస్సెల్స్, జెనీవా, స్ట్రాస్‌బర్గ్, లేక్‌సక్సెస్ వంటి నగరాలలో ఎన్నో విదేశాంక పదవులు నిర్వహించాడు.

ఆధునిక ఫ్రెంచి కవి ప్రముఖులలో సెంఘారు స్థానం సంపాదించుకో గలిగాడు. ఫ్రెంచి సింబాలిజం 1938కి ముందు అతన్ని ఆకర్షించింది. ఆ ధోరణిలో ఎంతో సాధన చేశాడు. ఒకవైపు ఆఫ్రికన్ నీగ్రో సంస్కృతి, మరొకవైపు నాగరిక పాశ్చాత్య సంస్కృతి-ఫలితం సంకీర్ణ సంస్కృతి! "నేను సాంస్కృతికంగా కంకరజాతి వాణ్ణి" అని తానే చెప్పుకొన్నాడు అయితే ఈ సాంకర్యంవల్ల, మాలిన్యానికి బదులు ఇతోధికమైన మేధస్సుంపన్నత సిద్ధించింది.

జోసోసోను, సెంఘార్ మనస్సు ఆఫ్రికన్ నీగ్రో సంస్కృతి వైపు పెంగ్గింది. అమెరికన్ నీగ్రో కావ్య వైఖరులలో, జాతి ఆత్మక ఆవిష్కరణం జరిగింది పతనంద్వారా గ్రహించాడు. అధ్యాత్మిక వాసులంగల మర్మవాదం, లౌకికవాసులగల శాస్త్రవాదం అతనిలో పెనబడినై సౌఖ్య సాధనమేది పాపకర్మలకు దాటిపోయిన క్షణాన్ని సెంఘార్ సంభావించాడు. కావ్యవస్తువు జీవితి సత్యశుద్ధమైనప్పుడు దాని వర్ణనలో ఇంద్రియజన్యమైన అనుభూతి ప్రముఖమౌతుంది. పంచేంద్రియాలకు సంబంధించిన హృదయమూను భక్షం గడ్డకెక్కుతుంది. భావకూడా పూర్తిగా లౌకికమూ, వ్యావహారికమూ అయితేనేతప్ప, యాథార్థజీవితవస్తువు కావ్యవస్తువుగా మన్నికెక్కజాలదని ఆయన తెలుసుకొన్నాడు.

ఆఫ్రికన్ నీగ్రోలు భావించే ఈశ్వరసన్నిధి, దేశకాలచేతన ప్రకృతిని ఆశ్రయించుకొని ఉంటుంది గాలిపట్టడి, చిట్టడవిబాసు, వృక్షాల నిశ్చల చైతన్యం, నిర్జీవులైన పూవుల సజీవాకేళాలు - ఇటువంటి అల్పాల్పల మతజీవితి ప్రజ్ఞా వాలు, నీగ్రోమనస్సుమీద ఇంకా ఏలుబడిచేస్తూఉన్నై. ఎన్నేళ్లు తెల్లవారి నడుమ మసలినా, ఎంత పాశ్చాత్య సంస్కృతి తనలో దూరినా, సెంఘార్ కవి సాజాత్యస్పర్శ నుభూతి, నీగ్రోలతోటేగాని, తెల్లవారితో కాదు. అతని "జీవరక్తం", ఆఫ్రికా హృదయ సముద్రానికి సంబంధించినదే. అందుచేతనే సెంఘార్ కవితలో, ఆఫ్రికన్ నీగ్రో కథలూ గాథలూ, కుతూలూ తత్వాలూ, ఆలోచనలూ ఆకాంక్షలూ పెలుపడుతై.

యుద్ధప్రణయం, పశుకామం, వాంఛా పవిత్రత్వం, ఇంద్రియాలలో అపత్యం, కాంతగాంభీర్యం, ప్రకంపిత చాపల్యం. ఏదో ఒక ప్రముఖానుభూతి కాకుండా, హృదయ జ్యాపారపర్యవస్థం సెంఘార్ కావ్యలోకంలో ప్రత్యక్షమౌతుంది. సమస్త సృష్టి కావ్యయోగ్యమౌతుంది. ఈ అనుభూతులు ఏ జేశానికీ ఏ జాతికీ ప్రత్యేకంగా చెందినవేకావు. అన్నిసంప్రదాయాలకూ ఒదుగుతై ఏజాతి కవితలోనైనా కనిపిస్తై. అందుచేతనే సెంఘార్ కవితకు విశ్వజనీనత లభించింది. కన్నతల్లి, మాతృదేశం, ప్రేయసి, మహామానుడు-ఈ ఇతివృత్తాల దేశకాల పరిమితులను లక్ష్యపెట్టేవా?

ఇతివృత్తాల విశ్వజనీన్యాలు సెంఘార్ కవితల్లో ఉంటే సెంఘార్ కవితల్లో ఉంటే, అది అతని గుండెలోతు. నీగ్రో ఆఫ్రికన్ సంస్కృతిని పునర్జీవింపజేయాలనే తృష్ణ, సెంఘార్ కవిని ఆవేశించి ఉంది. తల్లవారుగనుక నడచుంతరాన ఆఫ్రికన్ చరిత్ర లో దూకుండి ఉంటే, నల్లవాని పెనగుదలకు హక్కాన్ స్థంభన ఏర్పడి ఉండేది కాదని, సెంఘార్ గాఢంగా విశ్వసిస్తాడు.

సెంఘార్ కవి రాజకీయాలు అప్పుడూ ఇప్పుడూ ఒక్కటిగా లేవు. సోవియట్ తోటి రాజకీయ సంచారం ప్రారంభించాడు. మార్క్స్ ఎంతో కాలం ఇతన్ని తన ప్రభావ పరిధిలో అట్టిపెట్టుకోలేకపోయాడు. మార్క్స్ జరుగుతేది పాశ్చాత్య యూరోపియన్ భావజాలం కాబట్టి, దానికి నీగ్రోభావజాలంతోటి పొందికలేదు. నిర్ణయానికి 1928 ప్రాంతంలోనే వచ్చాడు. నీగ్రో 'వర్ణ' తత్వం అతనిలో బలీయం కాసాగింది. పోనుపోను, నీగ్రోలందరిదీ ఒకేజాతి అనుకొనే జాతీయవాది అయ్యాడు. అంతటితోఆగక, విశ్వమానవ సమానత్వానికి పయనించాడు. ఈ అంతర్జాతీయవాదంతండి క్రమేపీ తిరిగి సోవియట్ జానికి చేరుకొన్నాడు. అయితే, మార్క్సును మినహాయించిన సోవియజమేగాని, ఇది మార్క్సిస్టు సోవియజం కాదు. కమ్యూనిస్టుల ద్వారా, నియమిత ఆర్థిక విధానాల ద్వారా, సెంగాల్ దేశాన్ని సోవియట్లు దేశంగా మార్చగలమని నేడు సెంఘార్ విశ్వసిస్తున్నాడు. కాంగ్రెస్ ఫర్ కల్చరల్ ఫ్రీడమ్ అనే కమ్యూనిస్టు వ్యతిరేక మేధావుల సంస్థలో ప్రముఖ పాత్ర నిర్వహిస్తున్నాడు ఘనా అధ్యక్షుడు నుక్రుమా, గినీ అధ్యక్షుడు సెకూటూరే వంటి నీగ్రో నాయకులతో కూడా చేతులు కలిపేందుకు సంకోచిస్తున్నాడు. ఎన్నో ఆఫ్రికన్ దేశాలు పొల్గొన్న బెల్జియన్ తటస్థ రాజ్య మహాసభలో, సెనెగాల్ పాల్గొనకపోవడం గురించి అశ్చర్యకరమేమీ కాదు మరికొన్నాళ్ళకైనా సెంఘార్ రాజకీయ భావాలలో ఆరోగ్యకరమైన పరివర్తనం కన్పిస్తుందా?

అయినా, నీగ్రో కవి గా సెంఘార్‌ను అభినందించక తప్పదు ఆయన అంటున్నాడుగదా:

"నర్తిస్తాము మేము, మా పాదాలు
కఠినభూతలం తగిలి నొవ్వవు
సరిగదా,
కొత్తసత్తువ పుంజుకొంటున్నాయి
సుమా!"

నర్తిస్తాము మరీ మరీ నర్తిస్తాము
మేము!"

ఫైనల్సులో ఈస్టుబెంగాల్ క్లబ్బు

భారతదేశంలో జరిగే అత్యంత ముఖ్యమైన ఫుట్‌బాల్ పోటీల్లో ఐ ఎఫ్ ఎ షీల్డు టోర్నమెంటు ఒకటి ఈ టోర్నమెంటు యీ సంవత్సరం కలకత్తాలో జరుగుతున్నది.

పోటీలు సెమీ ఫైనల్సు దశకు చేరుకున్నాయి. ఈ సంవత్సరం కలకత్తా లీగ్ ఛాంపియన్స్ అయిన తూర్పు బెంగాల్ క్లబ్బు జట్టు, భారత నావీ జట్టును సెమీ ఫైనల్సులో ఒకగోలుతో ఓడించి ఫైనల్సుకు చేరుకుంది.

గత సంవత్సరం నావీజట్టు తూర్పు బెంగాల్ క్లబ్బును క్వార్టరు ఫైనల్సులో ఓడించింది.

తూర్పు బెంగాల్ క్లబ్బు జట్టులో యిద్దరు ప్రముఖ ఆటగాండ్రు లేకపోయినప్పటికీ, ఆ జట్టు ఆటలో మంచి నిపుణతను ప్రదర్శించి చివరకు నెగ్గింది. నావీజట్టు యింతకుముందు పంజాబు జట్టును క్వార్టరు ఫైనల్సులో ఓడించింది.

బ్రిటన్ - రష్యా ఎథెలెట్టు పోటీలు

రష్యా జట్టు గెలుపు

బ్రిటన్, సోవియట్ యూనియన్ ఎథెలెట్టుల మధ్య లండన్‌లో రెండురోజుల పాటు జరిగిన పోటీల్లో, సోవియట్ యూనియన్ ఎథెలెట్టులు (పురుషులూ, మహిళల జట్టులు) విజయాని సాధించారు.

సోవియట్ యూనియన్ ఎథెలెట్టులు మూడు బ్రిటిష్-ఆల్-కమ్మన్సు రికార్డులూ, మూడు ట్రాక్ రికార్డులూ అధిగమించి కొత్తవాటిని నెలకొల్పారు. సోవియటు యూనియన్ పురుష ఎథెలెట్టు జట్టుకు 122, ఇంగ్లండు జట్టుకు 102 పాయింట్లు వచ్చాయి.

మహిళలపోటీల్లో వున్న అరు పోటీలను సోవియటు యూనియన్ గెల్చుకుంది. సోవియటు యూనియన్‌కు 75, ఇంగ్లండుకు 48 పాయింట్లు వచ్చాయి.

రాత్రిపూట విద్యుద్దీపాల శాంతిలో జరిగిన యీ పోటీలను ఇరవైవేల మంది ప్రేక్షకులు తిలకించి పరవశులయ్యారు హైజంపులో, ప్రపంచ రికార్డు స్థానంకుడైన వాలెరి బ్రూమెల్ (రష్యా) 7 అ 8 అం. ఎత్తు దూకి ప్రథమ స్థానాన్ని సంపాదించాడు. 7.అ 5 అం. ఎత్తుకు దూకాలని ప్రయత్నించి, చివరి దశలో విఫలమయ్యాడు. అతనికి 'రమ్యక్ నుత్నిక్', అని నామకరణం చేశారు.

ఈవెంట్‌లోనూ కూడ సోవియట్ ఎథెలెట్టు వాసిలి రూడెంకోవ్ గెలిచాడు. అతడు 221 అ. 2 అం విసిరాడు.

నికోలాంకు సోకిలావ్ 8 వేల మీ. స్టీపుల్ చేజ్‌ను గెల్చాడు.

మహిళలపాట్ పుట్‌లో సోవియట్ వనిత తమారా ప్రెస్ 58 అ. 11½ అం. విసిరి గెల్చింది. ఈ మూగ్గురూ బ్రిటిష్ ఆల్-కామన్వెల్త్ రికార్డులు నెలకొల్పారు.

ట్రాక్ పోటీల్లో పురుషుల 110 మీటర్ల హర్డిల్సులోనూ, మహిళల 8 వందల మీటర్ల పరుగులోనూ, మహిళల జావెలిన్ త్రోలోనూ సోవియట్ క్రీడా ప్రారంభోత్సవం జరిపారు.

యూనియన్ కొత్తరికార్డుల స్థాపించింది. 110 మీటర్ల హర్డిల్సు పరుగును మైఖుల్ 14.1 సెకండ్లలో పరుగెత్తాడు.

మహిళల జావెలిన్ త్రోలో, ఆవిట్నా సాష్టిట్కో 175 అ. 8 అం విసిరింది.

8 వందల మీటర్ల పరుగులో ఎకాతెరినా పాల్గుల్ 2 ని. 6 సె లో పరుగెత్తింది.

ఇరినా ప్రెస్ 80 మీ. హర్డిల్సులో గెలిచింది.

బ్రిటిషు ఎథెలెట్టుల గెల్పులు

అణుబాంబు నిషేధ ప్రదర్శనల్లో పాల్గొన్న బ్రిటిషు ఎథెలెట్టు మేటింగ్ హీథన్, 10 వేల మీటర్ల పరుగులో నెగ్గాడు.

పాట్ పుట్‌లో ఆర్థర్ రే, వంద మీటర్ల పరుగులో డేవిడ్ జోన్స్, ఏడ్రియన్ మెటకాఫ్ 4 వందల మీటర్ల పరుగులోను నెగ్గారు.

5 వేల మీ. పరుగులో పీయరీ గెల్చాడు.

4 వందల రిలే పరుగులో ఉభయ వేళల జట్టులూ ఒకేలంలో పరుగెత్తినా బ్రిటిషుజట్టు కొన్ని అంగుళాల ముందు పరుగు పూర్తిచేసి నెగ్గింది. ఈ పోటీ మరింత ఆసక్తిదాయకంగా వుంది.

ఆస్ట్రేలియా క్రికెట్టుజట్టు పర్యటన సమాప్తి

ఆస్ట్రేలియా క్రికెట్టుజట్టు ఇంగ్లాండు పర్యటన పూర్తయింది.

క్రికెటుసారి రబ్బరును గెల్చిన ఆస్ట్రేలియా జట్టు ఈసారికూడా గెల్చుకుంది.

కాని, ఈ జట్టు పర్యటనపై ఆస్ట్రేలియా క్రికెటు అధికారవర్గాలు అందోళన పడసాగాయి. ఆస్ట్రేలియా జట్టు ఇంగ్లండులో 88 సంవత్సరాల నుండి పర్యటిస్తూంది. ఈ మొత్తం కాలంలో ఈసారి ఆస్ట్రేలియాజట్టు ప్రదర్శించి నంతకక్కువ నైపుణ్యం ఇంతకుముందు ఏఆస్ట్రేలియా జట్టు ప్రదర్శించలేదనీ, ముఖ్యంగా బౌలింగు రంగంలో నైపుణ్యం చాలకొరతగా కన్పిస్తూందని వారు అందోళన చెందుతున్నారు. ఈ లోటును ఎలాపూడ్చుటమా అని వారిప్పటినుండే ఆలోచిస్తున్నారు. ఈ విషయాన్ని మన జేశ క్రికెట్ అధికారులు ముఖ్యంగా గమనించి, వారి అడుగుజాడల్లో నడిచినపుడు మన క్రికెట్టు ఆటకూడా అభివృద్ధి పొందుతుంది. అట్లాంటి ఆదర్శప్రాయమైన నడకే మనకు కొరత.

ఈ పర్యటనలో ఆస్ట్రేలియా జట్టులో ఎక్కువ వికెట్లు తీసుకుంది డేవిడ్ సన్. అతడు 68, బిసాడ్ 61, మెకంజీ 54, కన్లియన్ 54, మెకే 52, మిస్సన్ 51, సింప్సన్ 51, క్వీన్ 50, గ్రాంట్ 41 వికెట్లను తీసుకున్నారు. సగటు నైపుణ్యం కాస్తున్నప్పటికీ, వాలిండ్ బాల్‌పరి ప్రత్యేక నైపుణ్యం కల్గిన బౌలరు లేకపోయే సరికి వారాందోళన చెందుతున్నారు. అంతేకాని విజయంతో సంతృప్తిపడి వూరుకోవడం లేదు. ఇది మనకు గుణపాఠం.

ఇండియామీద బ్రిటిష్ ప్రచురణల ప్రదర్శనశాలను ఢిల్లీలో డాక్టర్ రాధాకృష్ణ ప్రారంభోత్సవం జరిపారు.

కథానిక:

పెద్దడాక్టరు!

—శ్రీ ఎస్. జయరామరెడ్డి

స్టాఫ్ - నర్సు మూడో సారో, వాలుగో సారో పైకు చూచుకొన్నది. తొమ్మిదికి పదినిమిషాలు తక్కువ. పెద్దడాక్టరుగారు సరిగ్గా తొమ్మిదిగంటలకు "రౌండ్స్" కు వస్తారు. ఉదయం నుంచీ చుదుతూన్న బాంబేటీలు అవతల పారవేసి వార్డులోకి వచ్చింది. రోగులను చూడటానికి వచ్చిన చుట్టాలతో, స్నేహితులతో వార్డంతా కిక్కిరిసి ఉంది. పాపం, కొంతమంది ఉద్యోగస్థులకు ఉదయం వేళతప్ప మిగతాసమయాల్లో రోగులను చూడటానికి వీలుచిక్కదు. ఆపంగతి సిస్టరుకు తెలుసు కాని తనడ్యూటీ తనుచేయక తప్పదు.

వార్డులో నిర్ణీత సమయంలో తప్ప మిగతా వేళల్లో బయటి మనుషులు ఉండటం పెద్దడాక్టరుగారుసహించరు.

లేని కాశ్యతిగా ముఖ మీదకు తెచ్చుకొని "దయచేసి అందరూ బయటకు వెళ్ళండి. పెద్ద డాక్టరుగారు రౌండ్సుకు వస్తున్నారు. వెళ్ళండి" అన్నది.

రోగులకుభోజనాలు తెచ్చినవాళ్లూ, వారికి కావలిసినవి అందించటానికి వచ్చిన వాళ్ళూ, పెల్లగా ఒకరి వెంట ఒకరు బయటకు వెళ్లిపోయారు ఇంకా ఎవరైనా ఉండి పోయారేమోనని సిస్టరు వార్డునంతా కలయ జూస్తోంది. ఆరో నెంబరు మంచంమీద నిలబడి ఉన్న విధవరమణి జాలిగా సిస్టరు వేపు చూసింది. ఆ మంచంలో ఉన్న కుఱ్ఱవాడినిగూర్చి ఏమీ బాగులేదు. సిస్టరు మంచం దగ్గరకు వెళ్ళి "వెళ్లమ్మా, ఏమీపర్వాలేదు. పెద్దడాక్టరుగారు బయటివాళ్ళు చూస్తేఊరుకోరు ఆయన వెళ్లిపోయాక వీళ్ళదుర్గుగానిలే" అన్నది సాంత్వభూతితో.

ఆ విధవరమణి కళ్ళనీరు నింపుకుంటూ మెల్లగా బయటకు వెళ్ళి వరండాలో స్థంభానికి చేరబడి నిలబడింది. మంచంలో ఉన్న కుర్రవాడు బాధగా 'అమ్మా' అన్నాడు. సిస్టరు ఆ కుర్రవాడి నొసటిమీద చెయ్యివేసి నిమిరింది. జ్వరం మండి పోతోంది. వెంటనే డ్యూటీ రూములోకి వెళ్ళి బిస్‌బాగ్ తెచ్చి తలమీద పెట్టింది. పాపం ఆ కుర్రవాడు హాస్పిటలుకు వచ్చి నాలుగు రోజులైంది. ఏదో దెబ్బతగిలి మెదడుకు పెద్దగా దాచిపోయింది. బొత్తిగా కాలు కదలించలేని స్థితిలో ఉన్నాడు. అవలు ఆకేసు ఆర్థోపెడిక్ వార్డులో చేర్చవలసింది. ఈ వార్డులో ఎవరు పొరపాటున చేర్చారో సిస్టరుకు తెలియలేదు. ఎగుడుదుగు గెంతుతూ హుషారుగా తిరుగవలసిన ఆకుర్రవాణ్ణి ఆస్థితిలో చూస్తోంటే సిస్టరుకు ఎంతో బాధ కలిగేది.

సిస్టరు వార్డంతా కలయదిరిగి వచ్చింది. ఎక్కడి వస్తువు అక్కడ సర్దించి శేలంతా మళ్ళీ ఒకసారి తుడిపించింది. కాని ఏం లాభం? మళ్ళీ పది నిముషాల్లో అంతా అసహ్యంగా తయారైపోతుంది. ఉన్న జేసెం అంతా రోగులు. అలా ఇరవై కాలు గుంటలూ కుండిపిస్తూ ఉండాల్సిందే సిస్టరుకు వార్డు ఎంతో శుభ్రంగా ఉన్నా తృప్తి ఉండదు. ఆత్మతృప్తి కోసం ఎప్పుడూ ఏదో ఒక పని చేస్తూనే ఉంటుంది. తన క్రిందఉన్న జానియరు నర్సులచేతకూడా ఏదో ఒకటి చేయిస్తూనే ఉంటుంది.

సరిగ్గా తొమ్మిదిగంటలైంది. డాక్టరు శర్మ బూట్లు టకటక లాడించుకొంటూ వార్డులోకివచ్చాడు. ఆయన వచ్చాడంటే నర్సులకూ, అసిస్టెంట్లకూ హడలు. సిస్టరు వాకిట్లోనే ఆయన్ను చూసి ప్రిసిక్రిప్షను బుక్కు తీసుకొని ఆయన వెంటనే బయలుదేరింది ఆయన అసిస్టెంటు ముగ్గురూ స్టెతస్కోపులు మెడకు తగిలించుకొని వెనక ఆదరాబాదరా పరుగెత్తి వస్తున్నారు.

ప్రతిరోజూ డాక్టరుశర్మ వార్డులోకిరాగానే రోగులంతా ఆప్రుతతో లేచి కూర్చొని చేతులెత్తుకొని లేచికూర్చుంటారు. ఆ వార్డుకంతా ఆయన పెద్ద డాక్టరు. ఎంతో గొప్పతనంవుండబట్టే అంతపెద్ద హోదాలోకి వచ్చాడని వాళ్ళందరి నమ్మకం. ఆయనవచ్చి పరీక్ష చేస్తే తమ జబ్బులు ఇట్టే నయం చెయ్యగలడనివారి ఆశ. కాని ఆయన గ్యారంగా ఏ కేసూ పరీక్షించడం. ఆయన అసిస్టెంటు కేసును గురించి చెప్తూవుంటే, అదిదిని ఆయన ఏ చుందులు ఇవ్వాలో చెప్తాడు. దానిప్రకారం వార్డులో మందులు ఇస్తుంటారు. కాని ఒక్కొక్కసారి ఒక్కొక్కరోగిని అతిశ్రద్ధగా పరీక్ష చేసేవాడు ప్రతిరోజూ వచ్చి ఆరోగిని స్వయంగా చూసి, కళలప్రక్కలదిగి, మందులు సరిగా ఇస్తున్నారో లేదో తెలుసుకొనేవాడు. ఆ అదృష్ట జాతకుడైన రోగిమీద ఆయనకు అంత ఆసక్తి ఎందుకు కలిగిందో మిగతా రోగులకు అర్థమయ్యేది కాదు.

డాక్టరు శర్మ ఆరోజు ఎందుకో చాల హుషారుగా ఉన్నాడు. ప్రతిరోజూ వార్డుకు వచ్చిన దగ్గర్నుంచి కూడా ఘాం ఘాం లాడేవాడు, ఆరోజు సరదాగా జిబుర్లు చెప్తూ రౌండ్సు చేస్తున్నాడు.

"మాదు, డాక్టర్ మూర్తీ, ఆ నెంబరు బెడ్‌కు ఏమిటన్నావ్?- ఎసీమియా కదూ - ఇవ్వాళే అతన్ని హెమాటాలజీకి ఎన్టీమేనుకు పంపుతున్నాను బ్లడ్ బ్యాంకికి రిక్విజిషనుకూడా వ్రాసిపంపు. ఒక్కో రక్తం కావలసి వస్తుందేమో. ఇప్పుడు బిరుసుఇస్తున్నాం కదూ? ఆకేసుంటేన్యూరెయ్యి. బైదిబై నీకు రాక్ ఫెల్లర్ స్కాలర్‌షిప్ వచ్చిందంటు కదూ? కంగ్రాచ్యులేషన్సు అమెరికాఎప్పుడూ వెళ్ళేదం?-" డాక్టరు శర్మఆరో నెంబరు మంచందగ్గర కొంచెం ఆగాడు. "ఈ కేసును ఎవరు అడ్మిట్ చేశారు? - నేనేనా?" రెండో అసిస్టెంటు కేసు షీటుచూసి ఏదో చెప్పబోయాడు. అంతలోనే డాక్టర్ శర్మ కుర్రవాణ్ణి అడుగుతూ "షుట్స్ ఆల్‌రైట్ ఆకేసు తనవాత చూద్దాంలే. సిస్టర్, నిన్న నేను చెప్పిన ఎస్సెన్సే వెరికి బయటకు తీసావా? ఇవ్వాళే ఫైలియర్ స్టూడెంట్సుకు నా క్లాసు ఉందికదూ? ఆఎస్సెన్సే వాళ్ళకు చూపించాలి. ఆ చిరాచెడ్డకి నిన్న ఆపరేషను చేశాను కదూ? ఎలాఉంది?"

అతను రాత్రే వచ్చి పోయాడు, డాక్టర్" అన్నది సిస్టరు.

"వెరీగుడ్. ఇవ్వాళే ఆ కాయ ప్రమాదంలో దెబ్బతిన్న అతనికి ఆపరేషను చేద్దాం. పోలీసువాళ్ళుకురీ తొందర చేస్తున్నారు. మూర్తీ, నీకు చెప్పటం మర్చిపోయాను ఆ కేసును మెడికోలీగల్ కేసుక్రింద ఎంటరు చేశావా? లేకపోతే మనమెడకే చుట్టుకొంటుంది. చూశావూ, ఈ పోలీసు వాళ్ళ వ్యవహారంలో మనం కొంచెం జాగ్రత్తగా ఉండాలి. పోతే" డాక్టర్ శర్మ హడావుడిగా అగిపోయాడు.

కొత్తగా హాస్పిటల్లో చేరిన ఒకరోగి బత్తాయిపండు తిని మంచం క్రింద కేకాడు. అది ఖర్మంచాలక డాక్టర్ శర్మ కళ్ళలోనే పడింది.

ఆయన ఉగ్రుడై "సిస్టర్, ఏమిటిది? వార్డు అనుకొన్నావా? శేక చేపల మార్కెట్టా, ఇంత అసహ్యంగాఉంటే మీరంతా నిద్రపోతున్నారా? గవర్నమెంటు మీకు జీతాలిచ్చేది నిద్రపోవటానికి కాదు. కాస్త ఒళ్ళు దగ్గరపెట్టుకొని పనిచేయాలి. ప్రజలకు ఆదర్శప్రాయంగా ఉండవలసిన మన హాస్పిటల్ ఇలా ఉంటే ఏం లాభం? పెంటనే తీసి పారవేయించు తెలిసిందా?" అన్నాడు.

ఆ మాటలకు సిస్టరు సిగ్గుపడిపోయింది హృదయంలోపంతో దహించుకు పోయింది. ఆదర్శంఅంటే రోగుల్ని సానభూతితో చూడటమేకాక చిన్న చిన్న తప్పులకే తల వాచేటట్లు చీవాట్లుపెట్టటమో ఆమె కర్థం కాలేదు.

డాక్టర్ శర్మ గబగబా హాలంగు సంతకాలు పెట్టి తన రూములోకి వెళ్ళిపోయాడు. సిస్టరు గుండె కుదుటపడ్డుకొని "అమ్మయ్య, ఈరోజు గడిచి పోయింది." అనుకొన్నది.

పెద్దడాక్టరుగారు వస్తారని, తమ జబ్బు నయంచేస్తారనే ఆశతో ఎదురుచూచిన రోగులంతా నిస్పృహతో మంచాలమీద వాలిపోయారు. బయటకు వెళ్ళిన స్నేహితులూ, చుట్టాలూ ఒక్కొక్కరే వార్డులోపలకు చేరుకుంటున్నారు. ఇంతసేపూ బరండాలో నిలబడి తన కొడుకును ఇవ్వాళైనా పెద్ద డాక్టరుగారు చూస్తారనుకొన్న ఆమె ఆశలు నిరాశలయ్యాయి. విచారంతో మెల్లగా అడుగులేసుకొంటూ వస్తూన్న ఆవిడను చూడగానే సిస్టరు ఆమెచేతులుపట్టుకొని "విచారించకమ్మా కనీసం ఇవ్వాళైనా మీ అబ్బాయిని పెద్ద డాక్టరుగారు చూస్తారని అనుకున్నాను. కాని ఆయన చూడలేదు. ఆయనకుచెప్పే ధైర్యంకూడ ఎవరికీ లేదు. ఏంచేస్తాం?" అన్నది

ఆస్త్రీ విచితంతువు పొర్లుకొచ్చేదుఃఖాన్ని ఆపుకొంటూ "ఏమైనా తల్లీ, నాబిడ్డ ప్రాణాలు మీ చేతుల్లో పెట్టాను నాకు ఉన్న ఆధారమల్లా వాడొక్కడే వాణ్ణి చూసే నాబ్రతుకు లాగుతున్నాను. బ్రతికించినా, చంపినా మీదే భారం" అన్నది చేతులెత్తి నమస్కారం పెడుతూ.

సిస్టరు చప్పున ఆమె రెండు చేతులూ పట్టుకొని "తప్పమ్మా, తప్పు. ఆ నమస్కారం చేయవలసింది భగవంతునికి. బిడ్డ మీకు ఇంతకాలం ఎందుకు ఊరు కున్నాడు? దెబ్బతగలగానే డాక్టరుకు చూపించవలసింది." అన్నది.

"మా పిచ్చాంతల్లీ, అప్పుడే చూపించాం. ఒక్కగానొక్కడు వాడికి దెబ్బతగిల్తే నేను అశ్రద్ధ చేస్తానా? కాని మా పల్లెటూళ్ళలో చదువుకున్న డాక్టర్లు ఎక్కడుంటారుతల్లీ. ఒకవాటు వైద్యుడికిచూపిస్తే అతను చేతగాక ఇంతకాలమూ తీసుకొచ్చాడు. ఇక్కడ చదువుకున్న పెద్దపెద్ద డాక్టర్లుంటారని చెపితే యిక్కడకు తీసుకొచ్చాం" అని ఆ విధవరమణి అన్నది. "అలాగా!" అని సిస్టరు ఒక క్షణం ఆలోచించింది. "ఈకేసు ఎవుకలకూ, కళ్ళకు సంబంధించింది. ఇటువంటి కేసులకు ప్రత్యేకంగా ఒక వార్డున్నది. ఆవార్డులో వికే మీఅబ్బాయి ఆపరేషనుకు తగిన పనివాటుంటాయి. ఆపరేషనుకూడా త్వరగా చేస్తారు. అక్కడ చేర్పించవలసింది. మరి యీ వార్డులో ఎందుకు చేర్చాలో నాకు అర్థంకావటంలేదు."

"ఏమానమ్మా. నాకేం తెలుస్తుంది. పెద్ద ఆసుపత్రికదా అని తీసుకొచ్చాం. ఈ డాక్టరుగారు చూసి ఈ వార్డులో చేర్చాడు. అంతేనమ్మా, మళ్ళీ మా వాణ్ణి కళ్ళతో జూడలేదేమో" అన్నది ఆమె.

"సరే ఒక పనిచెయ్యి. ఆ వార్డు పెద్దడాక్టరుపేరు శ్రీనివాస్. చాల మంచివాడు. ఆయనదగ్గరకువెళ్ళి మీ అబ్బాయిని ఆ వార్డులో చేర్చుతానని ప్రార్థించు. అక్కడైతే మీఅబ్బాయికి సరైన చికిత్స జరుగుతుంది." సిస్టరు మధ్యలో ఆగిపోయింది. గొంతుతగ్గించి "ఇటువంటి విషయాలు మేము చెప్పకూడదు. ఇక్కడ విషయాలు నీకుతెలియవు. ఆ అబ్బాయిబాధచూస్తూవుంటే నా మనసు కరిగిపోతూంది. అందువల్ల ఈ విషయాలు చెప్పకుండా ఉండలేక పోతున్నాను. నేను చెప్పినట్లు ఎవరికీ చెప్పకుమీదూ!"

ఆ స్త్రీ సిస్టరుకు మరొకసారి నమస్కారం చేసి మంచంమీద ఉన్న కుర్రవాడి వద్దకు నడిచింది. సిస్టరు వార్డంతా తిరిగి అందరికీ మందులిచ్చి మిగతా పనులన్నీ చూసుకొనేసరికి ఒంటిగంట కావొస్తూంది ఆఖ వాళ్ళ భోజనాల వైపు. వార్డు డ్యూటీని ఇంకొక జూనియరు నర్సుకు బదిలీచేసి భోజనానికి బయలుదేరుతూండగా డాక్టర్ శర్మ గదిలోంచి కంటు బ్రోగింది

సిస్టరు ఏప్రాన్ సరిచేసుకొని గదిలోకి పరుగెత్తింది. డాక్టరు శర్మ కాఫీ త్రాగి మెల్లగా సిగరెట్టు పీలస్తున్నాడు. "సిస్టర్, ఆ ఆరో నెంబరు కుర్రవాడి కేసుషీటు ఇలా తీసుకురా" అన్నాడు.

సిస్టరు వార్డులోకివెళ్ళి కేసుషీటు తీసుకొచ్చింది. డాక్టర్ శర్మ కేసుషీటును పరీక్షగాచూసి "సిస్టర్ ఈ కేసు మనదికాదు. ఎముకలవార్డులో చేర్చవలసింది పొరపాటున నేనే ఈ వార్డులో అడ్మిట్ చేశాను. మనకెందుకీపేడ. రేపు ఆ శ్రీనివాస్ వార్డుకే పంపిచేద్దాం. ఇంకొక సంగతి. ఇవ్వాళే మాపార్టీలో మాట్లాడాను. ప్రపంచ ఆరోగ్య

(మిగతా 6 వ పేజీలో)

జపానులో అమెరికా సైనికవిన్యాసాలనువ్యతిరేకిస్తున్నజపానురైతులు

చిత్రజగత్తు

శాస్త్రజ్ఞానం అందరికీ అవసరం

శాస్త్రజ్ఞానం కొద్దిమందికి మాత్రమే అవసరమనీ, జనసామాన్యానికి దానితో పనిలేదనీ చాలామందికి ఒక దురభిప్రాయం ఉన్నది. ఈ దురభిప్రాయం పోవటం అవసరం.

శాస్త్రమంటే మోటారుకార్లూ, రేడియోలూ

భాస్కర్ ప్రొడక్షన్స్‌వారి "జగదేకవీరుని కథ"లో కృష్ణకుమారి

చిత్ర సమీక్ష

జేబుదొంగ

స్వాతంత్ర్యానంతరం, జాలిగుండె కలవాడే. కష్టాల్లో వున్నవారిని కాపాడుతూ ఆదుర్దాగలవాడే. కాని నిరుద్యోగంలో, కొన్ని పరిస్థితుల్లో దొంగతనాన్ని వృత్తిగా స్వీకరించాడా యువకుడు. తన దొంగతనం ఒకరి ఆస్తిని మరణానికీ, పలువురు బాధలకూ ఎలా దారితీసిందో స్వయంగా చూసిన తరువాత పశ్చాత్తాపం పొంది సన్మార్గానికి రావడానికి ఆ యువకుడు ప్రయత్నించాడు ఈ ఇతివృత్తాన్ని స్వీకరించి తమిళంలో తయారు చేయబడిన "తిరుడాతే"కు తెలుగుడబ్బింగ్ "జేబుదొంగ" చిత్రం.

భాను ఫిల్మ్స్‌వారి "జేబుదొంగ" చిత్రం గతవారంలో విశాలాంధ్ర అన్నిచోటా విడుదల చేయబడింది.

శ్రీ నీలకంఠ దర్శకత్వాన తయారైన ఈ చిత్రంలో యం. జి. రామచంద్రన్, బి. సరోజాదేవి, తంగవేలు, నటరాజన్, నాగయ్య, యమ్. యస్. రాజు, యమ్. సరోజ, రీటా మొదలగు వారు నటించారు.

సంభాషణలను మహారథి, పాటలను ఆత్రేయ వ్రాశారు.

కథా నాయకుడైన బాలు పోస్టాఫీసు పద్దులోనూ డబ్బును కొట్టివేస్తాడు. ఎంతో కష్టపడి సంపాదించుకొని తన తల్లికి పంపబోతున్న డబ్బును ఇలా పోగొట్టుకొన్నందుకు గుండె పగిలి అక్కడికక్కడే రాజు చనిపోతాడు. డబ్బు పుంజబడిన కవరులోని లేఖలోని వివరాలనుచూసి బాలు ఎంతో బాధపడతాడు. ఆ డబ్బు బాలు స్వగ్రామంలో యిద్దరు పేదలం కష్టంలేకుండా కాపాడేందుకు ఉద్దేశించబడింది. అందువలన ఆ డబ్బును తీసి యిచ్చివేయాలనే సంకల్పంతో వెళ్ళగా రాజు అప్పటికే చనిపోయి వుంటాడు. ఇక గత్యంతరంలేక ఆ డబ్బును తీసుకొనివెళ్లి రాజు తల్లికి అప్పగించాడు.

కొనిన ఆ డబ్బుపొట్లాంలోనే ఓడిపోయిన బడిపిల్లకాబట్టి అని తేలి, పోలీసులు బాలు కోసం వెంటాడుతారు. అనేక సన్నివేశాలు, దోపిడీలు చేస్తున్న దొంగల ముఠా నాయకుడు పీతాంబరం అని తెలుసుకొని బాలు అతనితో పోరాడి అతణ్ణి పోలీసులకు అప్పగించడంతో కథముగుస్తుంది. కథ మధ్యలో అనేక ఘటనలు, అనేక విశేషాలు చేర్చబడ్డాయి. దాన్నవలు, కత్తియుద్ధాలు ప్రత్యేక పెట్టబడ్డవి.

కథానాయకునిగా అతనరుడైనా, కాస్త పోలీసు నా జనసామాన్యానికి విసోదాన్ని హాస్యాన్ని అందించేందుకు- అవసరించినమేరకు వున్నప్పటికీ అనేక ఘట్టాలను కల్పించబడ్డాయి. ఈ రకమైన హాస్యం తమిళ ప్రేక్షకులను ఆకర్షించినంతగా ఆంధ్ర ప్రేక్షకులను ఆకర్షించకపోవచ్చు.

పద్మినీ పిక్చర్స్‌వారి కొత్త చిత్రం

ప్రముఖ దర్శక - నిర్మాత శ్రీ బి. ఆర్. పంతులు మరో సాంఘిక చిత్రాన్ని నిర్మించడానికి పూనుకొన్నారు. ఈ చిత్రాన్ని ఆయన తూర్పు భాషల్లో తెలుగు, తమిళం, కన్నడంలో తీస్తారు. తెలుగు సంభాషణలను డి. వి. నరసరాజు వ్రాస్తున్నారు దర్శకత్వ బాధ్యతను శ్రీ పంతులే నిర్వహిస్తారు. నటీ నటులను ఎన్నికచేసే త్వరలోనే నిర్మాణాన్ని ప్రారంభించాలని చూస్తున్నారు.

"విధి విలాసం"

శ్రీరంగా ప్రొడక్షన్స్‌వారి "విధి విలాసం" కాలాకు షూటింగ్ తిరిగి ఈ నెలలో పారంభమైంది. జగ్గయ్య, రేలంగి, జమున, వాసంతి, సుమ్మడి, సూర్యకాంతం పద్మనాభం" మొదలగువారు నటిస్తున్నారు. దర్శకుడు శ్రీనందన్ రావు.

సావిత్రి ఫిల్మ్స్

సావిత్రి ఫిల్మ్స్‌వారు యిటీవలనే ఒక సాంఘిక చిత్రాన్ని ప్రారంభించారు. సావిత్రి, గిరిజ, శాంతారావు, రాజసులు, రేలంగి నటించే ఈ చిత్రానికి జంగారావురాజు దర్శకత్వం వహిస్తారు.

వివిధ ఖండాల్లో థియేటర్ల సంఖ్య

1961 జనవరి ఒకటవ తేదీనాటికి అందిన సమాచారాన్ని బట్టి ప్రపంచం మొత్తం మీద 175000 సినిమా థియేటర్లువున్నట్లు తెలుస్తున్నది.

వీటిలో ఖండాలవారీగా చూస్తే యిలా వుంది:

యూరప్ 110,000 థియేటర్లు, అమెరికా 40,000, ఆసియా 20 వేలు, ఆఫ్రికా మూడువేలు, ఆస్ట్రేలియాలో రెండువేల థియేటర్లు వున్నాయి.

ముడిఫిలిం ఫ్యాక్టరీ

ఉదయమండలంలో నిర్మించబడుతున్న ముడిఫిలిం ఫ్యాక్టరీకి సలహాలు నిచ్చేందుకుగాను ఈ క్రిందివారితో ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది.

అధ్యక్షుడు: శ్రీ కె.బి. లాల్, సభ్యులు శ్రీయుతులు బి. జాగిరెడ్డి, బి. యస్. సర్కార్, యస్. యస్. జాసన్, రామచంద్రోపాధ్యాయ, బిమల్ రాయ్, జి. కె. యల్. ఎ యల్. శ్రీనివాసన్, అజిత్ బోస్, కృష్ణగోపాల్, శ్రీవాస్తవ, యస్. వైరాజాంబే.

"గంగా జమున"

దాదాపు మూడు సంవత్సరాలుగా నిర్మాణంలోవున్న దిలీప్‌కుమార్ స్వంత చిత్రం "గంగా జమున" దీపావళికి విడుదల కాగలదని తెలుస్తున్నది.

ఈచిత్రాన్ని ఆయన "సిటీ జస్ట్ ఫిలిమ్స్" పతాకంక్రింద టెక్నికలర్‌లో తీశారు.

ఈ చిత్రానికి కథనం, స్క్రీన్ ప్లే కూడా దిలీప్‌కుమార్ తయారుచేశారు.

ఒకరి నొకరిని గాఢంగా ప్రేమించుకొన్న యిద్దరు సోదరుల కథ యిది. అయితే కొన్ని కారణాలవలన సమాజం వారిద్దరినీ వేరుపరచింది. వారిద్దరు తిరిగి కలుసుకొని కలసి జీవించడానికి వీలులేకుండా పోయింది.

దిలీప్‌కుమార్, వైజయంతీమాల ఆ యిద్దరి పాత్రలను ధరిస్తారు. కథా నాయికగా వైజయంతిమాల నటిస్తుంది.

ఈ చిత్రానికి ప్రఖ్యాత దర్శకుడు నితిన్‌బోస్ దర్శకత్వం వహించారు. ఎడిటింగ్ హృషీకేశముఖర్జీకి అప్పగించబడింది.

దీపావళి పండుగకు దేశమంతటా ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

వచ్చేవారంలోనే ఆంధ్రలో రెండు కేంద్రాల్లో విడుదలకాబోతున్న నవకేతన్‌వారి హిందీచిత్రం "హమ్‌దోనో"లో దేవానంద్

'హమ్‌దోనో'

ప్రఖ్యాత హిందీ నటుడు దేవానంద్ స్వంత చిత్రం నవకేతన్‌వారి "హమ్‌దోనో" భారతదేశ మంతటా 70 కేంద్రాలలో ఈ నెల 29 న విడుదల చేయబడనున్నది

ఒకే పోలిక కల్గిన యిద్దరు వ్యక్తుల జీవిత చరిత్ర ఇతివృత్తంగా కల్గిన ఈ చిత్రంలో దేవానంద్ రెండు పాత్రలను ధరిస్తారు. కుమారి సంధ్యా, సాధనా సాయిరాంతో నటించారు. లీలాచిట్నీస్, లలితాపవార్, జాగిర్దార్ మొదలగువారు నటించిన ఈ చిత్రానికి అశుతోష్ దర్శకుడు. దైవక్ సంగీత దర్శకుడు.

ఈ చిత్రాన్ని ఆంధ్రదేశంలోని రెండు కేంద్రాలలో అనేకరోజుల క్రితం దుర్గాఫిలిం డిస్ట్రిబ్యూటర్సు వారు విడుదల చేస్తున్నారు.

"కళంకిని"

నితిన్‌బోస్ దర్శకత్వాన ఫిలిం భారతివారు "కళంకిని" హిందీ చిత్రం నిర్మాణాన్ని ప్రారంభించారు ఈ చిత్రంలో సునీల్‌దత్తు, నందా ప్రధాన పాత్రాలను ధరించుతున్నారు.

అనూరాధ, సంజయ అనే యిద్దరు నూతన నటులను ఈ చిత్రంలో పరిచయం చేయబోతున్నారు.

రాజశ్రీ ప్రొడక్షన్సు

తమిళంలో ప్రసిద్ధికెక్కిన "రక్త పాశం" అనే నాటకాన్ని ఆధారం చేసుకొని రాజశ్రీ ప్రొడక్షన్స్‌వారు తెలుగులో ఒక చిత్రాన్ని తీయడానికి సంకల్పించుకొన్నారు ఈ చిత్రంలో నాగేశ్వరరావు, శాంతారావు, రేలంగి, రాజసులోచన, గిరిజ మొదలుగాగల వారు నటిస్తారు.

దర్శకత్వం: కమల్‌ఘోష్, సంభాషణలు: సముద్రాల జూనియర్, సంగీతం: ఘంటసాల, నిర్మాత సుందరలాల్ నహతా. చిత్రానికి ఇంకా నామకరణం చేయలేదు.

"గంగా జమున"

దాదాపు మూడు సంవత్సరాలుగా నిర్మాణంలోవున్న దిలీప్‌కుమార్ స్వంత చిత్రం "గంగా జమున" దీపావళికి విడుదల కాగలదని తెలుస్తున్నది.

ఈచిత్రాన్ని ఆయన "సిటీ జస్ట్ ఫిలిమ్స్" పతాకంక్రింద టెక్నికలర్‌లో తీశారు.

ఈ చిత్రానికి కథనం, స్క్రీన్ ప్లే కూడా దిలీప్‌కుమార్ తయారుచేశారు.

ఒకరి నొకరిని గాఢంగా ప్రేమించుకొన్న యిద్దరు సోదరుల కథ యిది. అయితే కొన్ని కారణాలవలన సమాజం వారిద్దరినీ వేరుపరచింది. వారిద్దరు తిరిగి కలుసుకొని కలసి జీవించడానికి వీలులేకుండా పోయింది.

దిలీప్‌కుమార్, వైజయంతీమాల ఆ యిద్దరి పాత్రలను ధరిస్తారు. కథానాయికగా వైజయంతిమాల నటిస్తుంది.

ఈ చిత్రానికి ప్రఖ్యాత దర్శకుడు నితిన్‌బోస్ దర్శకత్వం వహించారు. ఎడిటింగ్ హృషీకేశముఖర్జీకి అప్పగించబడింది.

దీపావళి పండుగకు దేశమంతటా ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

శంకర మహిమ

నిరూపరాయ్, వహీదాఖాన్, త్రిపాఠీ జీవన్ మొ॥ వారిచే నటింపబడిన రూపకళా చిత్రాలవారి "శంకర మహిమ"ను ఉమాపిక్చర్సువారు తెలుగులోనికి అనువదిస్తున్నారు. రచన:- సి. నాగేశ్వరరావు, సంగీతం:- రాజశ్రీ, నిర్మాతలు:- దిన్నీ కృష్ణశెట్టి.

'కింగ్‌కాంగ్'

సంతోష్ ప్రొడక్షన్‌వారు 'కింగ్ కాంగ్' హిందీ చిత్రాన్ని ఆంధ్ర ప్రాంతంలో డిస్ట్రిబ్యూటర్ చేయడానికి పద్మా పిక్చర్స్‌వారు పూనుకొన్నారు.

జేమిశర్మ నిర్మించుతున్న ఈచిత్రంలో కింగ్‌కాంగ్, దారా సింగ్, కుమకుమలు నటించుతున్నారు. దర్శకత్వం: బాబుభాయిమిస్త్రీ, సంగీతం. చిత్రగుప్త.

శ్రీ రామకృష్ణ ప్రొడక్షన్స్‌వారి "టాక్సీ రాముడు"లో గిరిజ, రేలంగి

కవితా చిత్రవారి 'వాగ్దానం'లో శ్రీ నాగేశ్వరరావు

'అనూరాధ'కు మరో అవార్డు

బొంబాయి ఫిలిం పాత్రికేయుల సంఘంవారిచే

బ్రాహ్మీకేశ ముఖర్జీ దర్శకత్వాన తయారైన హిందీచిత్రం "అనూరాధ" 1960 సంవత్సరంలో తీయబడిన చిత్రాల్లోల్లా ఉత్తమమైనదని బొంబాయి ఫిలిం పాత్రికేయులసంఘం వారు నిర్ణయించి, దర్శకునికి తమ అవార్డును బహూకరించారు.

ఈ చిత్రానికే కథనానివారికి (సచిన్ భౌమిక్), సంభాషణలు వ్రాసినవారికి (రాజేందర్ సింగ్ బేడీ) కూడా బహుమతుల నిచ్చారు

ఉత్తమ నటులుగా దిలీప్‌కుమార్‌కు అయిన 'కోహినూర్' చిత్రంలో నటనకు, ఉత్తమనటిగా 'మెంగల్ - ఎ - ఆజామ్'లో నటించిన మధుబాలకు అవార్డులు యిచ్చారు.

"తోబుట్టువులు"

ఇంతకుముందు కొంతవరకు పూర్తి చేసి ఆపుచేయబడిన సాధనా ప్రొడక్షన్స్‌వారి "తోబుట్టువులు" షూటింగ్ మరల గత జూన్‌లో ప్రారంభమైంది సావిత్రి, బాలయ్య, జమున, జగ్గయ్య, చలం, రంగారావు, హేలత ఈ చిత్రంలో నటిస్తున్నారు

ఈ చిత్రానికి నిర్మాత - దర్శకుడు పి. పి. రంగసాధదాస్, పాటలు, మాటలు: అనిసెట్టి, కెమేరా: కమల్ ఘోష్, సంగీతం: మొహమ్మద్

"మన్మధ విజయం"

ఇంతకుముందు 'రమాసుందరి' చిత్రంద్వారా పరిచయమైన మహేశ్వరీ ప్రొడక్షన్సువారు "మన్మధ విజయం" అనే చిత్రాన్ని తీయడానికి సన్నాహాలను పూర్తిచేసుకొన్నారు. నటీ నటులను ఇంకా ఎన్నిక చేసుకోలేదు దర్శకత్వం: అరుంధతీ కేమగిరిరావు, సంభాషణలు: దడ్డిట్ల మూర్తి సంగీతం: సుబ్బరాయశాస్త్రి

"మనపూరు"

మూవీ ఫిల్మ్స్‌వారు తీస్తున్న "మనపూరు" చిత్రం యిప్పటికే తొమ్మిది రీళ్ళు పూర్తిచేశారు. శ్రీ మూగంటి పరమేశ్వరరావు దర్శకత్వాన తయారవుతున్న ఈ చిత్రంలో జగ్గయ్య, చలం, పెమమాళ్ళు, చదలవాడ, రామకోటి, అల్లు రామలింగయ్య, జి. కె, గిరిజ నటిస్తున్నారు.

'ఆరతి'

రాజశ్రీ ప్రొడక్షన్స్‌వారి హిందీ చిత్రం "ఆరతి" నిర్మాణం త్వరత్వరగా సాగుతున్నది. ప్రొడ్యూసరుదారే దర్శకత్వం వహించే ఈ చిత్రంలో మీనాకుమారి, కళిత్, విశ్వజీత్, అశోక్ కుమార్, దిలీప్‌కుమార్, రాజేంద్రనాథ్, రమేష్‌దేవ్ తదితరులు నటిస్తున్నారు సంగీతం శ్రీ రోషన్ సమకూర్చుచున్నారు.

'టైగర్ రాముడు'

శ్రీనివాస ఫిల్మ్స్‌వారు 'టైగర్ రాముడు' అనే చిత్రాన్ని తీస్తున్నారు. యస్. టి. రామారావు, రాజసులోచన, రంగారావు, రేలంగి, గిరిజ మొదలగువారు ఈ చిత్రంలో నటిస్తున్నారు. దర్శకత్వం: సి. యస్. రావు, రచన: జూనియర్ సముద్రాల, సంగీతం: ఘంటసాల.

"భీష్మ"

బి ఎ యస్. ప్రొడక్షన్స్ వారి "భీష్మ" చిత్రం ఇప్పటికి 12 రీళ్ళకు పైగా పూర్తిఅయిందని తెలుస్తోంది

భీష్ముడుగా ఎన్. టి. రామారావు, అంబగా అంజలీదేవి నటిస్తున్నారు. ఇంకా ఈ చిత్రంలో ప్రభాకరరెడ్డి, నాగేశ్వరరావు, రేలంగి, గుమ్మడి, ఎ.వి. సుబ్బారావు, సూర్యకాంతం, రాధా, నిర్మల తదితరులు నటిస్తున్నారు. సంగీతం, రాజేశ్వరరావు సమకూర్చుతున్నారు. దర్శకుడు, నిర్మాత కూడా బి ఎ సుబ్బారావుగారే

ఆంధ్ర ఫిలిం ఛాంబర్ సమావేశం

ఆంధ్ర ఫిలిం ఛాంబర్ జనరల్‌బాడీ సమావేశం అక్టోబరు 8వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు విజయవాడ గాంధీనగర్‌లోని ఛాంబర్ భవనంలో జరుగుతుంది.

పోట్సుడాం ఒప్పందం

(3 వ పేజీ తరువాయి)

మూడు రాజ్యాలు జర్మనీలో విడివిడిగా ఒక్కొక్క భాగాన్ని ఆక్రమించుకోగలిగాయి ప్రధానంగా బెర్లిన్‌లో ప్రధాన కార్యాలయంతో కూడిన కేంద్ర కంట్రోలు కమిషన్ ద్వారా సమిష్టి పరిపాలనకూ, కంట్రోలునూ నిర్వహించుటకు అంగీకరించబడింది. ఫ్రాన్సు యిస్తుపడినట్లయితే, దానిని ఒక ఆక్రమిత మండలాన్ని స్వాధీన పర్చుకొని కంట్రోలు కమిషన్‌లో పాల్గొన సమ్మతి నిచ్చారు. (ఫ్రెంచి ఆక్రమిత మండలం పరిమాణం తీవ్ర విషయానికి సంబంధించిన వాదనలకు రాజ్యాలచేత యూరోపియన్ సలహా సంఘంలోని మరి ప్రతినిధులద్వారా నిర్ణయింప బడుతుంది)

బెర్లిన్‌నగరంలోని ఆక్రమిత సైన్యాల సర్వసైన్యాధికారి

నెం 1 జర్డరు 1945, ఏప్రిల్ 28

(కొన్ని భాగాలు)

"ఎర్రసైన్యం సైన్యాధికార వర్గం ఉత్తర్వు నుబట్టి మరియు పై పత్రికలు, జర్మనీయాధికారులకు జారీ అప్పజెప్పబడాలి

జర్మనీలో కంట్రోలు యంత్రాంగం విషయమై గ్రేట్ బ్రిటన్, అమెరికా, సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్‌ల సమస్త ప్రభుత్వాలూ, ఫ్రెంచి రిపబ్లిక్ తాత్కాలిక ప్రభుత్వమూ 1945 జూన్ 5 వ తేదీన ప్రకటన చేశారు. 1. జర్మనీ మేధరకు లొంగుబాటుకు కారణమైన ప్రాథమికపరాజయం కలుగజేసిన కారణంలో జర్మనీలో అత్యున్నత అధికారం, బ్రిటిష్, అమెరికన్ సోవియట్, ఫ్రెంచి సర్వసైన్యాధికారులచేత వారివారి ప్రభుత్వాల ఆదేశాల ప్రకారంచేత వారివారి ఆక్రమిత మండలాల్లోనూ, జర్మనీ మొత్తానికి సంబంధించిన విషయాల్లో సమష్టిగానూ నిర్వహింపబడుతుంది సమష్టిగా సర్వసైన్యాధికారులు కంట్రోలు కౌన్సిల్‌గా పనిచేస్తారు.

2. ఏకగ్రీవంగా జరుగకలసిన కంట్రోలు కమిషన్ నిర్ణయాలు సర్వసైన్యాధికారులు తమతమ ప్రాంతాల్లో తగువిధమైన, సమానమైన చర్యలనుతీసుకొనే విధంగా ఉండాలి. జర్మనీ మొత్తానికి సంబంధించిన విషయాల్లో అంగీకృతమైన నిర్ణయాలు జరగాలి

7. గ్రేటర్ బెర్లిన్ ప్రాంతం పరిపాలన ఒక అంతర్ మిత్రరాజ్య పరిపాలనాధికారవర్గంచేత కొనసాగింపబడాలి అది కంట్రోలుకౌన్సిలు సాధారణ సూచనల ననుసరించి పనిచేయాలి. అందులో నలుగురు కమాండెంట్లు ఉంటూ, వారిలో ఒక్కొక్కరు వంతులవారీగా ప్రధాన కమాండెంట్లుగా పనిచేయాలి.

బెర్లిన్‌నగరం అంతర్-మిత్రరాజ్య సైనికాధికారవర్గం 1945 జూలై 11వ తేదీన పంపిన ఉత్తర్వు:

(1) అంతర్-మిత్రరాజ్య సైనికాధికారవర్గం 1945 జూలై 11 వ తేదీన పరిపాలనా కంట్రోలును స్వాధీనం చేసుకొన్నది.

బెర్లిన్ నగరంలోని ఎర్రసైన్యానికి చెందిన గ్యారిసన్ సర్వసైన్యాధికారులూ, సైనిక కమాండెంట్లూ, ఇదివరకు యిచ్చిన ఆజ్ఞలూ, సూచనలూ, బెర్లిన్ జనాభా భద్రతకు పడకడిల, పరిపాలనల విషయంలో మిత్ర రాజ్య కంట్రోలు అధ్యక్షుల్లో అర్హతగలిగిన అధికారులు చేసిన అన్ని ఆజ్ఞలు, సూచనలూ, దీక్షలు, సూచనల ఉల్లంఘన విషయంలో జనాభా బాధ్యతలకు కట్టుబడిచేసిన ఆజ్ఞలు, మిత్రరాజ్య ఆక్రమిత సైన్యాలకు వ్యతిరేకమైన చర్యలకు సంబంధించిన ఆజ్ఞలు సూచనలూ, తిరిగి ఆజ్ఞలు యిచ్చబడేవరకూ అమలులో ఉంటాయి.

పోట్సడామ్ ఒడంబడిక, 1945 ఆగస్టు 2

కంట్రోలు ప్రాథమిక సూత్రాలు జర్మనీలో జనాభా కుదురుచేయడానికి రాజకీయ ఆర్థిక సూత్రాలు.

1. జర్మనీలో కంట్రోలు యంత్రాంగం విషయంలో చేసుకొనబడిన ఒడంబడిక ప్రకారం జర్మనీలో అత్యున్నత అధికారాన్ని అమెరికా, గ్రేట్ బ్రిటన్, సోవియట్ దేశం, ఫ్రెంచి రిపబ్లిక్‌ల సైన్యాల సర్వసైన్యాధికారులు వారి వారి ప్రాంతాల్లోనూ, మొత్తం జర్మనీకి సంబంధించిన విషయాల్లో సమష్టిగా కంట్రోలు కమిషన్ సభ్యులుగా నిర్వహిస్తారు

2 వీలు అయినంతవరకూ జర్మనీ అంతటా జనాభా ఒకేవిధంగా చూడబడాలి.

జర్మనీలో కంట్రోలు యంత్రాంగం విషయమై గ్రేట్ బ్రిటన్, అమెరికా, సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్‌ల సమస్త ప్రభుత్వాలూ, ఫ్రెంచి రిపబ్లిక్ తాత్కాలిక ప్రభుత్వమూ 1945 జూన్ 5 వ తేదీన ప్రకటన చేశారు. 1. జర్మనీ మేధరకు లొంగుబాటుకు కారణమైన ప్రాథమికపరాజయం కలుగజేసిన కారణంలో జర్మనీలో అత్యున్నత అధికారం, బ్రిటిష్, అమెరికన్ సోవియట్, ఫ్రెంచి సర్వసైన్యాధికారులచేత వారివారి ప్రభుత్వాల ఆజ్ఞల ననుసరించి వారివారి ఆక్రమిత మండలాల్లోనూ, జర్మనీ మొత్తానికి సంబంధించిన విషయాల్లో సమష్టిగానూ నిర్వహింపబడుతుంది నలుగురు సర్వసైన్యాధికారులు కంట్రోలు కౌన్సిల్‌గా పనిచేస్తారు.

2. ఏకగ్రీవంగా జరుగకలసిన కంట్రోలు కమిషన్ నిర్ణయాలు సర్వసైన్యాధికారులు తమతమ ప్రాంతాల్లో తగువిధమైన, సమానమైన చర్యలనుతీసుకొనే విధంగా ఉండాలి. జర్మనీ మొత్తానికి సంబంధించిన విషయాల్లో అంగీకృతమైన నిర్ణయాలు జరగాలి

7. గ్రేటర్ బెర్లిన్ ప్రాంతం పరిపాలన ఒక అంతర్ మిత్రరాజ్య పరిపాలనాధికారవర్గంచేత కొనసాగింపబడాలి అది కంట్రోలుకౌన్సిలు సాధారణ సూచనల ననుసరించి పనిచేయాలి. అందులో నలుగురు కమాండెంట్లు ఉంటూ, వారిలో ఒక్కొక్కరు వంతులవారీగా ప్రధాన కమాండెంట్లుగా పనిచేయాలి.

బెర్లిన్‌నగరం అంతర్-మిత్రరాజ్య సైనికాధికారవర్గం 1945 జూలై 11వ తేదీన పంపిన ఉత్తర్వు:

(1) అంతర్-మిత్రరాజ్య సైనికాధికారవర్గం 1945 జూలై 11 వ తేదీన పరిపాలనా కంట్రోలును స్వాధీనం చేసుకొన్నది.

బెర్లిన్ నగరంలోని ఎర్రసైన్యానికి చెందిన గ్యారిసన్ సర్వసైన్యాధికారులూ, సైనిక కమాండెంట్లూ, ఇదివరకు యిచ్చిన ఆజ్ఞలూ, సూచనలూ, బెర్లిన్ జనాభా భద్రతకు పడకడిల, పరిపాలనల విషయంలో మిత్ర రాజ్య

పెద్దడాక్టరు!

(4 వ పేజీ తరువాయి)

సంస్థవారు మన హాస్పిటలుకు ఒక రిఫ్రిజిరేటరును బహూకరించారు దాన్ని డాక్టర్ శ్రీనివాస్ తన వార్డుకు యివ్వమని అడిగాడట. నేను మన వార్డుకు కేటాయించమని అడిగాను, కాని డాక్టర్ శ్రీనివాస్ గట్టిపట్టు పట్టాడు. నేనుమాత్రం దాన్ని వదలదల్చలేదు. నా సంగతి నీకు తెలుసుగా, పట్టుబట్టానంటే అంతు తేలుస్తాను డామిట్. అందరికన్నా నీవు సీనియర్ కదన్నీ, నాకే పోటీవస్తావా ఆ శ్రీనివాస్!"

నిస్పృహ మాట్లాడలేదు. ఆ వార్డులో అప్పటికే రెండురిఫ్రిజిరేటర్లుతిరుగుతున్నాయి. మూడవదాని అవసరం కొంచెంకూడ లేదని ఆవిడకు తెలుసు; డాక్టరు శర్మకు కూడ తెలుసు; కాని, ఆయన తన వార్డుకే కావాలని పట్టుబట్టుటలోగల 'రాజకీయాలు' ఏమిటో నిస్పృహకు తెలియవు. అందువల్ల సమాధానం చెప్పకుండా వుండటమే మంచిదనుకొని నిస్పృహ మాట్లాడలేదు.

* * *

డాక్టరు శర్మ రెండుమూడు రోజుల నుంచి హాస్పటలుకు సరిగా రావటం లేదు. క్లబ్బులో టెన్నిస్‌మాచ్ జరుగుతూంది. ఆరోజొంబదు మంచం లో వున్న కుర్రవాడు మరీ కృశించి పోయాడు. అన్నం లోపలకు పోవడం లేదు. ఆపరేషన్ యివ్వాళే చేస్తాం, రేపు చేస్తాం అంటున్నారు గాని చెయ్యటం లేదు. వేళే వార్డుకు మార్చనూలేదు.

కుర్రవాడి తల్లి మంచం ప్రక్కన నిలబడి విసురుతూంది, ఆవిడ నిస్సహాయంగా డాక్టరు శ్రీనివాస్‌కు పరిస్థితినంతా వివరించి చెప్పింది. ఆయన సానుభూతితో విని, కుర్రవాణ్ణి తన వార్డుకు మారిస్తే తను చేతగలిగినంతా చేస్తానని చెప్పాడు మార్చటం మాత్రం తన చేతుల్లో లేదు అందువల్ల డాక్టర్ శర్మనే ప్రార్థించి మార్పించుకోమని సలహా ఇచ్చాడు

అంతకోసమే ఆవిడ పెద్ద డాక్టరు కోసం ఎదురుచూస్తోంది. కాని పస్తొండైనా ఆయన ఇంకారాలేదు. పిల్లవాడి పరిస్థితిమారి తల్లి హృదయం ఉండబట్టలేక రెండుమూడుసార్లు అసిస్టెంటు డాక్టరుతో మొరపెట్టుకొన్నది ఆయన మాత్రం ఏమి చెయ్యగలడు? అంతా విని "మీదమ్మా, మీబాబాయి విషయం నీస్టరు కూడ చెప్పింది. ఇప్పుడు అర్జంటుగా ఆపరేషను జరిగితేగాని మీబాబు కొనుపడే అవకాశంలేదు. కాని పెద్ద డాక్టరు ఇంతవరకూ చూడలేదు. ఆయన చెప్తేనే గాని మేము ఆపరేషను చెయ్యటానికి వీలులేదు అక్కడికి మీవాణ్ణి ఆయన దృష్టికి తీసుకురావటానికి నిన్న చాలా ప్రయత్నించాను. కాని ఎందుకో అంత శ్రద్ధ తీసుకోలేదుంటేదు. కనీసం మీ వాణ్ణి ఆర్తోపెడిక్ వార్డుకి మార్చినా మంచిదే! అసలు మీరు పెద్దడాక్టరు గారింటికి వెళ్ళి మాట్లాడి వచ్చారా?" అన్నాడు

ఆవిడకు అర్థంకాలేదు.

డాక్టర్ శర్మ ఆరోజు టెన్నిస్ మాచ్ ఆడి సాయంత్రం ఆరు గంటలకు వార్డుకు వచ్చాడు. రోగు లెవర్నీ చూడకుండా నేరుగా తనగదిలోకివెళ్ళిపోయాడు ఆయనకోసమే ఉదయం నుంచీ ఎదురుచూస్తోన్న ఆ విషాదపు ప్రాణం లేచి వచ్చినట్లుగా ఆయన గదిలోకి వెళ్ళి నమస్కరించింది.

ఆవిడ చూడగానే డాక్టరు శర్మ ఉగ్రుడైపోయాడు. 'నాన్‌సెన్స్! యిరుకుపడితే వాళ్ళు యిలా వచ్చి పోతూంటే శాసనంతా పాడైపోతుంది. అయినా తుందుపర్యవసానం తీసుకుని లోపలకు రావాలని తెలీదూ! నట్టిక్రూ... స్, ఇర్రస్పాన్సిబుల్-అంటూ ఏమిటోతిడుతున్నాడు. కాని ఆవిడకు ఇవన్నీ అర్థమైనేగా! చావుప్రతుకులపరిధిలోనున్నవాడుతున్న ఒక్కగా నొక్క పిల్లవాడు మాత్రమే ఆవిడ మనసులో ఉన్నాడు

డాక్టరు శర్మ చిరరకు కొంచెం శాంతించి "సరే, నీకు ఏం కావాలో త్వరగా చెప్పి ఇక్కడ్నుంచి వెళ్ళిపో" అన్నాడు

ఆవిడ ఇన్నాళ్ళు ఎన్నో చూసి కాస్త ధైర్యంగానే చెప్పింది "బాబూ, ఒక్కగానొక్కడు, వాడిబాధ చూడలేకుండా ఉన్నాను వాణ్ణి ఎముకల పాస్కుకు మారిస్తే ఏమైనా కొంచెం కుదుటుందని అందరూ అంటున్నారు ఆర్థోపెడిక్ వార్డులోనున్న డాక్టరుబాబు తాజా పరీక్షచేసి వెంటనే ఆపరేషను చేసారుని చెప్పారు. బాబూ, మీ కాళ్ళు పెంకుకొనుకు తయారుచేసి వాణ్ణి ఆ వార్డుకు మార్చండిబాబూ"

ఆ మాటలతో డాక్టరు శర్మ మండిపోయాడు. ముఖం ఎఱ్ఱగా కందగడ్డలా మారింది. "ఓహో, అదా సంగతి, ఉండకతప్పదు గాబట్టి ఇలాగేచేయవలసి వుంటుందని నేను భావిస్తున్నాను. వెళ్లండి" అన్నాడు గర్వంగా నిస్పృహ కంగారుపడ్డాడు.

నిస్పృహ అసహ్యంతో తలప్రక్కకు తిప్పుకొన్నది అక్షణంలో నిస్పృహ ముఖంలో ద్యోతకమౌతున్న కాఠిన్యం, జుగుప్సా, విజయగర్వంతో కళ్ళు మూసుకుపోయిన డాక్టరుశర్మ గమనించలేదు:

అవార్డులూ వగైరాలతోపాటు ప్రతికిస్తామని చెప్పారన్న మాట; అదే పీడ లేదు. ఇష్టముంటే తనవార్డులో ఉండి వైద్యం చేయించుకోండి లేకపోతే అసలు ఈ హాస్పిటలు నుంచే తీసుకు వెళ్ళండి. అంతేగాని ఆ వార్డుకుమాత్రం మార్చేదిలేదు. ఇక వెళ్ళు" అన్నాడు.

ఆవిడ నిస్పృహతో అంగా నిలబడిపోయింది ఏదో అడుగుదామని నోరు విప్పింది కాని అడగలేక పోయింది?

"వెళ్ళమని చెప్పటం నీకే! త్వరగా వెళ్ళు నేను పనిచేసుకోవాలి" అని కోపంగా బెల్లకొట్టి కిక్కిర్, తలుపు బయటికి పంపించేయ్!" అన్నాడు.

ఆవిడ నిస్పృహతో అడుగులో అడుగు వేసుకొంటూ వెళ్ళిపోయింది.

డాక్టరు శర్మ చిరాకుతో ప్లాస్కులోంచి ఓగ్లాసు పోసుకు త్రాగి గోల్డు ఫ్లేక్ సిగరెట్టు వెలిగించి తాపీగా పొగ వదులుతూ ఆలోచించటం మొదలెట్టాడు. అతని ఊహాలోకంలో డాక్టర్ శ్రీనివాస్ మాత్రమే కనిపిస్తున్నాడు. ఈ రోజు ఏడుగంటలకు సూపర్నెంటు గదిలో స్టాఫ్ మీటింగు వున్నది. రిఫ్రిజిరేటరు ఎవరి వార్డుకు కేటాయించేదీ ఆ మీటింగులోనే తేలుతుంది. ఆ రిఫ్రిజిరేటరు తన వార్డుకు అవసరంలేనిమాట నిజమే! కాని పట్టుదలంటే పట్టుదలే! ఆ డాక్టరు శ్రీనివాస్‌కు యింకా అనుభవంలేదు. కొంచెం బుద్ధి చెప్పటం అవసరం. అందుకనే ఆ రిఫ్రిజిరేటరును శ్రీనివాస్ వార్డుకు పోనివ్వబూడదు. దానితో సైనా